విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, డిసెంబర్ 2022

నియామకాల్లో మోసగాళ్ల, దళారుల మాటలు నమ్మి మోసపోకండి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : ఏ ప్రభుత్వాల ఉద్యోగమైనా...రిక్రూట్మెంట్లు అయినా పారదర్శకంగా నిర్వహిస్తారని గుర్తించాలి. న్యాయశాఖ, పోలీసు శాఖలలో ఉద్యోగ నియామకం నేపథ్యంలో మోసగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప నిరుద్యోగ యువతకు సూచించారు. గురువారం ఎస్పీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎవరైనా ఇలా మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం న్యాయశాఖ, పోలీసుశాఖలలో భారీ ఎత్తున ఉద్యోగ రిక్రూట్మెంట్ నిర్వహిస్తోందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ ప్రక్రియలో పోటీకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో నిరుద్యోగా లను నిలువునా ముంచేందుకు దళారులు, మోసగాళ్లు సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని గుర్తించాలి. మాకు ఉన్నతాధికారులు, కీలక నాయకులు బాగా తెలుసు అని...పరిచయాలు ఉన్నాయంటూ నమ్మబలుకుతూ డబ్బులు గుంజుకుని మోసాలకు పాల్పడే అవకాశముందన్నారు. ఇలాంటి మోసగాళ్లు, దళారులను నమ్మకండి. ఏప్రభుత్వ ఉద్యోగమైనా...రిక్రూట్మెంట్లు అయినా పారద ర్శకంగా నిర్వహిస్తారని గుర్తించాలి.ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పటిష్టంగా,సమర్థవంతంగా నిర్వహిస్తారు. మోసగాళ్ళు, దళారుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మోసాల బారిన పడవద్దని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో ఎవరైనా ఇలా మోసాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.దళారులు,మోసగాళ్లు ఎవరినైనా సంప్రదిస్తే డయల్ - 100కు గాని లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలనిసూచించారు. ఫిర్యాదు చేసిన లేదా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు.

వయోవృద్ధులకు రాయితీలు రద్దు చేయడం అమానుషం

విశాలాంధ్ర - రాయదుర్గం : వయో వృద్ధులకు రైలు ప్రయాణములో రాయితీ రద్దు చేయడం చాలా అమానుషం కేంద్రం ప్రభుత్వం తీరు మార్చుకోవాలని లోక్ సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రమణ బాబు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైళ్లలో ప్రయాణిస్తున్న వయోవృద్ధులకి ఇచ్చే రాయితీలు పునరుద్ధరించే పరిస్థితి లేదని, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించడం చాలా బాధాకరం అన్నారు. లోక్ సత్తాపార్టీ నుండి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశంలో రైల్వే శాఖ నెమ్మది సేవా రంగం నుండి వ్యాపార రంగంలో మారిపోయిందని, దేశంలోని చాలా చోట్ల తృప్పు పట్టిన బోగీల్లో కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు నానా అవస్థలు పడుతు ప్రయానిస్తున్నా వయోవృద్ధుల రాయితీల రద్దు చేయడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. మహారాష్ట్రకు చెందిన స్వతంత్ర ఎంపీ నవనీత రాణా బుధవారం లోక్ సభలో అడిగిన ప్రశ్నకి రైల్వే మంత్రి ఇచ్చిన సమాదానం తమకి తీవ్ర ఆవేదన కలిగిందని అన్నారు. దేశం అభివృద్ధి రంగంలో ప్రయాణిస్తుందని చెప్పే ప్రధానమంత్రి నరేంద్రమోదీ వయోవృద్ధులకి రైల్వే శాఖ చేస్తున్న అన్యాయం పై ఎందుకు నోరు మెదపడం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. వందే భారత్ రైళ్ల కోసం గొప్పలు చెప్పే కేంద్రంలోని మంత్రులు, వృద్ధాప్యంలో పుణ్యక్షేత్రాలు, పర్యటన చేసే వయోవృద్ధులకి కోసం పట్టించుకోకుండా ఉన్న రాయితీలు రద్దు చెయ్యడం సబబు కాదని లోక్ సత్తా పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో లోకసత్తా పార్టీ అబ్దుల్లా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

19న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఉరవకొండ : అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19 వ తేదీన సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు తరలి రావాలని ఉరవకొండ నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి జే. మల్లికార్జున, సిపిఐ సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ వరుసగా సంభవిస్తున్న భారీ వర్షాలకు రైతులు సాగుచేసిన పంటలను తీవ్రంగా నష్టపోతున్నప్పటికీ రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి తీసుకురావడానికి ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు రైతు కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెన్నారాయుడు, ఉరవకొండ మండల కార్యదర్శి తలారి మల్లికార్జున, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ పాల్గొన్నారు.

టెన్నిస్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - రాప్తాడు : ఈనెల 10వ తేదీన అనంతపురం రూరల్ మండలం రుద్రంపేటలో జరిగిన సాఫ్ట్ టెన్నిస్ క్రీడాపోటీల్లో రాప్తాడు మండలం విన్సెంట్ ది పాల్ ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో చేతన, శ్రీలేఖ, ప్రియ, జ్ఞానేశ్వరి, జశ్వంత్, అండర్-17 విభాగంలో సాయిసింధూజ ఎంపికయ్యారని హెచ్‌ఎం సిస్టర్ అమలు గురువారం తెలిపారు. ఈ జిల్లా జట్టు ఈనెల 17వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థినులను పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జెసింత, సుపీరియర్ సిస్టర్ జ్ఞానమ్మ, హెచ్‌ఎం సిస్టర్ అమల, పీడీ నారాయణరెడ్డి, పీఈటీ సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు, అభినందించారు. సిస్టర్ అమల పిల్లలను మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవాలని సూచించారు.

ఉత్సాహంగా ఎద్దుల బండి పరుగు పందెం పోటీలు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని దర్గా హొన్నూరు గ్రామంలో వన్నూరు స్వామి దేవుడి సవారి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉత్సాహంగా ఎద్దుల బండి పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీ లకు ఇరవై జతలు ఎద్దుల బండి లాగుడు పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలు పాల్తూరు రవి ఎద్దుల బండిలు మొదటి బహుమతి గెలుచుకున్నాయి. లింగాయత్ మల్లికార్జున ఎద్దుల బండి రెండో బహుమతి గెలుచుకోగా గౌరమ్మవన్నూరు స్వామి ఎద్దుల బండి మూడో బహుమతి గెలుచుకుంది. నక్కయప్పవన్నూరు స్వామి ఎద్దుల బండి నాలుగో బహుమతి గెలుచుకుంది. మొదటి బహుమతి దాత వైస్ ఎంపీపీ నాగరత్నమ్మ కుమారుడు మనోహర్ శెట్టి రూ.12,000అందజేశారు. రెండో బహుమతి దాత గ్రామ సర్పంచ్ శకుంతలమ్మ రామాంజనేయులు పదివేల రూపాయలు, మూడో బహుమతి దాత ఎంపీటీసీ శ్రీదేవి రామకృష్ణ రూ.8,000 రూపాయలు, నాలుగవ బహుమతి దాత గ్రామ వైస్ సర్పంచ్ కె. నాగరాజు రూ.5,000రూపాయలు గెలుపొందిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గోపాల్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులు దుర్గంలో ఫిర్యాదు చేయండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : సంకల్ప సిద్ధి మార్ట్ లో పెట్టుబడులు పెట్టి నష్టపోయిన జిల్లా వ్యాప్తంగా ఉన్న బాధితులు కళ్యాణదుర్గం ఫిర్యాదు చేసుకోవచ్చని బి. శ్రీనివాసులు వెల్లడించారు. గురువారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో డి.ఎస్.పి బి శ్రీనివాసులు విలేకరుల కు వివరాలు వెల్లడించారు. సంకల్ప సిద్ది మార్ట్ స్కీం వలన బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లికి చెందిన నరేష్ 3,16000 వేల రూపాయలు, పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు గోవిందరాజులు ఐదు లక్షల రూపాయలు మోసపోయినట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. వీరితోపాటు సంకల్ప సిద్ధి లో పెట్టుబడి పెట్టి మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్లో తగిన ఆధారాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ తేజోమూర్తికి ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. విచారణ చేసి తగు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని డిఎస్పి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ తేజోమూర్తి, ఎస్ఐ ఆశ బేగం పాల్గొన్నారు.

మెడికోలు శవప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : ప్రభుత్వ వైద్య కళాశాల అనంతపురంలో

అనాటమీ డిపార్ట్మెంట్లో మొదటి సంవత్సరం మెడికోలకు శవ ప్రమాణము కార్యక్రమాన్ని ప్రధాన విభాగాధిపతి డాక్టర్ జయమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ నీరజ మాట్లాడుతూ మానవ అంతర్నిర్మాణ శాస్త్రము చదివే మెడికోలు కచ్చితంగా శవ ప్రమాణాలు పాటించాలని, చనిపోయిన వ్యక్తి తన శరీరాన్ని దానం చేయడం వలన మనము వైద్యవిద్యను మనిషి అంత నిర్మాణ శాస్త్రాన్ని అద్భుతంగా తెలుసుకోగలుగుతున్నామని, అందునే వారిపట్ల గౌరవ మర్యాదలు పాటించాలని, వారి పాదాల వద్ద పుష్పాలను ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అనాటమీ అధ్యాపకులు , ప్రధాన విభాగాధిపతి డాక్టర్ జయమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వాణిశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భానుమతి, ట్యూటర్స్ పునర్జీవన్ కుమార్, భాను, షహజీర్ 2022 వ బ్యాచ్ మెడి కోలు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం మంచం వితరణ

విశాలాంధ్ర - యాడికి : మండలపరిధిలోని రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమానికి కోప్పర్ల కొండారెడ్డి కుటుంబ సభ్యులు ఒక మంచం వితరణ చేసారాని ఆశ్రమ నిర్వహకురాలు కృష్ణవేణి గురువారం తెలిపారు. అదేవిదంగా కోప్పర్ల లక్ష్మీదేవి 12వ వర్ధంతి సందర్భంగా ఆమె భర్త కొప్పెర్ల కొండారెడ్డి ,లీలావతి వృద్ధా శ్రమంలో వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్దులు వారి కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని,కోప్పర్ల లక్ష్మీదేవి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. కుమారుడు కొప్పర్ల నాగేశ్వర్ రెడ్డి, కోడలు హరిప్రియ, మనవళ్లు జ్ఞానదీశ్ రెడ్డి, యోగి ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.

చీని పంట పొలాలను పరిశీలించిన సిపిఐ, రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర - శింగనమల : గార్లదిన్నె మండల పరిధిలోని కామలాపురం కొట్టాల పల్లి గ్రామాలలో గత ఎనిమిది నెలలుగా హెచ్ఎల్సీ నీటితో పాటు, అధిక వర్షాల కారణంగా చీని పంట పొలాల్లోకి నీరు చేరి పంటలు సర్వ నాశనమయ్యాయి. విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి, శింగనమల నియోజక వర్గ కార్యదర్శి తలారి నారాయణ స్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రాములు గ్రామాల్లోకి వెళ్లి పంట పొలాలను పరిశీలించి పంట నష్టం పై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ చీనీ రైతులకు అధిక కెనాల్ నీటి వలన చీనీ చెట్లు శంకు పొరి విపరీతమైన నష్టం జరుగుతున్నా అధికారులు గాని, ప్రజాప్రతినిధులు గాని కన్నెత్తి చూడకపోవడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని, వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గొప్పలు చెబుతుంటారు.మరి ఇక్కడ రైతులకు విపరీతమైననష్టం జరిగినా పరిశీలించడానికి కూడా రాకుండా రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలని చూస్తున్నారని, ఈ స్థితిలో వైసిపి పాలన కొనసాగుతుందంటే ఏ విధంగా అర్థం చేసుకోవాలని ప్రశ్నిం చారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 50వేల రూపాయలు చొప్పున పంట నష్టపరిహారం అందించాలి. లేనిపక్షంలో ఈ నెల19వ తేదిన జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట నష్టపోయిన రైతులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని హెచ్చరించారు. మండల కార్యదర్శి రాజశేఖర్ శెట్టి, మండల సహాయ కార్యదర్శి ద్యాం కిష్ట, నరసింహులు, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గుంతకల్లు : పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం,సీపీఐ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధోనిముక్కల గ్రామంలో రైతు హుస్సేండయ్య మిరప పంట పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమానికి సీపీఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు, సీపీఐ నియోజక వర్గ కార్య దర్శి ఎం.వీరభద్రస్వామి, సీపీఐ పట్టణ కార్య దర్శి ఎస్.గోపీనాథ్ పాల్గొన్నారు. అనంతరం బి.గోవిందు మాట్లాడుతూ...ఒకవైపు అతివృష్టి అనావృష్టితో పంటలు కోల్పోవడం,చీడ పీడలతో అనుకున్న దిగుబడి రాకపోవడం వీటన్నింటిని తట్టుకొని పంట దిగుబడి వచ్చిన మార్కెట్లో గిట్టుబాటు ధర రాకపోవడం దారునం అన్నారు. ప్రపంచంలో అందరిచే మోసిపోయి మోసం చేయడం తెలియని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రైతు మాత్రమే అని అన్నారు.అన్నం పండించి కడుపు నింపే రైతన్నలకు ఎంత చేసినా తక్కువే అన్నారు. రైతంటే చులకనగా చూడకండి మండిపడ్డారు.రైతులకు మంచి జరగాలంటే పండించిన పంటను ప్రభుత్వమే గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని తెలిపారు. మిరపకు ఎకరాకు 70000 పంట నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పత్తి పంట ఎకరాకు 40వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని తెలి పారు. 2021వ సంవత్సరంలో పంట నష్ట పరిహారం రైతులకు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. 2022వ సంవత్సరంలోనైనా నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించా లని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ, రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులందరిని మమేకం చేసుకుని దశలవారిగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ పంట పరిశీల నలో సీపీఐ మండల కార్యదర్శి రాము రాయల్,సీపీఐ సహాయ కార్యదర్శులు ఎస్.ఎం.డి.గౌస్, రామాంజనే యులు, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు మక్బుల్ భాష,ఉమ్మర భాష, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర, సీపీఐ నాయకులు మురళీకృష్ణ, మల్లయ్య, పుల్లయ్య, సూరి,నాగేంద్ర రైట్కతులు తదితరులు పాల్గొన్నారు.

భాషాప్రయుక్త రాష్ట్రాల రూపకర్త పొట్టి శ్రీరాములు

జెఎన్‌టీయుఏలో

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం గాంధేయ మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలు అర్పించిన అమర జీవి పొట్టిశ్రీరాములు త్యాగం అజరామరమని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు వర్థంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ లు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంతోనే తెలుగు జాతి అభివృద్ధి సాధ్యమని నమ్మి అందుకోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన ఆత్మార్పణం కారణంగా ఆంధ్ర రాష్ట్రంతో పాటూ అనేక భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఆ రకంగా ప్రాంతీయ భాషల అభివృద్ధికి సైతం పొట్టిశ్రీ రాములు దోహదపడ్డారన్నారు. గొప్ప ఆశయంతో చేపట్టే కార్యక్రమాల ఫలితాలు అంతే గొప్పగా, విస్తృతంగా ఉంటాయనేందుకు పొట్టి శ్రీరాములు దీక్షానంతరం మార్పు చెందుతూ వచ్చిన భారత దేశ రాజకీయ చిత్రపటమే సజీవ సాక్ష్యమన్నారు.ప్రభుత్వ పథకాలు చక్కగా వినియోగించుకుని,తెలుగువారంతా దినదినాభివృద్ధి చెందడమే ఆయనకిచ్చే నిజమైన, ఘనమైన నివాళి అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారత అధికారి ఖుష్బూ కొఠారి, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగముని, బీసీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ నాగరత్నమ్మ, హాస్టల్ వార్డెన్ ప్రెసిడెంట్ మారుతీ ప్రసాద్ మరియు ఇతర సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం టౌన్‌లో

కళ్యాణదుర్గంలో

కళ్యాణదుర్గం టౌన్‌లో

విశ్రాంతి ఉద్యోగుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఉరవకొండ : ఈనెల 17వ తేదీన ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల జాతీయ దినోత్సవాన్ని ఉరవకొండ పట్టణం లోనే విశ్రాంతి ఉద్యోగుల భవనంలో ఘనంగా నిర్వహిసున్నట్లు ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల తాలూకా అధ్యక్షులు కే.కృష్ణప్ప తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు విశ్రాంతి ఉద్యోగుల పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం 70సంవత్సరాలు వయస్సు కలిగిన విశ్రాంతి ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉరవకొండ సబ్ ట్రెజరీ అధికారి నాగేంద్రబాబు, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజేష్ పాల్గొంటున్నారని, పెద్ద సంఖ్యలో విశ్రాంతిఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

కెనరా బ్యాంక్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామంలో కెనరా బ్యాంక్ నూతన శాఖ ను గురువారం ప్రారంభించారు. అనంతపురం జిల్లాలో 73 వ శాఖ నూతన బ్రాంచ్ ను కెనరా బ్యాంక్ రీజినల్ మేనేజర్ లారెన్స్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కెనరా బ్యాంక్ సేవలు అందించాలనే ముఖ్యఉద్దేశంతో ఇక్కడ బ్రాంచిని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బ్రాంచి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బ్యాంక్ ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డివిజనల్ మేనేజర్ వై. వి. రాంప్రసాద్ రెడ్డి, సీనియర్ మేనేజర్ ఫణీంద్రశర్మ, ఎల్డిఎం నాగరాజు రెడ్డి, కళ్యాణదుర్గం మేనేజర్ జి. వి. ఆర్. మోహన్, నరసాపురం నూతన మేనేజర్ విజయలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్, తుమాటి హను మంతరాయుడు, బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

భూసర్వేపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రాప్తాడు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వేపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని డీయల్పీఓ సుమన జయంతి సూచించారు. జగన న్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం సంబంధించి రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.డీయల్పీఓ సుమనజయంతి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా, భూమి యొక్క డిజిటల్ రికార్డులను నిల్వ చేయడానికి సమగ్ర రీసర్వే కార్యక్రమం ప్రారంభించబడుతుందన్నారు. పంచాయితీ కార్యదర్సులు, డిజిటల్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అందరూ సమన్వయంతో పనిచేయాలని ప్రతి గ్రామ పంచాయితీలో 42 కాలమ్స్ అప్డేట్ రిజిస్టర్లు, అప్డేటెడ్ అసెస్మెంట్ రిజిస్టర్లు అన్నీ తయారు చేసుకుని ఈ నెలాఖరుకి రీసర్వే ప్రాసెస్ పూర్తీ చేయాలన్నారు. 1928లో డైక్లాయిడ్ అనే బ్రిటీష్ వ్యక్తి సర్వే చేయించారని, ఆయా సర్వే నంబర్లలోని భూములకు సంబంధించిన రైతుల వారసులు, వారి వారసులు వచ్చారని, అనేక సబ్‌డివిజన్‌లు జరిగి పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చాయన్నారు. 2012లో ఆన్‌లైన్ వ్యవస్థ వచ్చిన తర్వాత ఆన్‌లైన్‌లో ఈ-పాస్ బుక్కులు ఇచ్చారని... ప్రతి రైతు భూముల వివరాలు సర్వే నంబర్లు వారీగా రైతు పేరు, ఎన్ని ఎకరాలు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో పొందు పరిచారన్నారు. భూమి ఎవరి పేరు మీద ఉంటుందో ఎవరైతే సాగులో ఉన్నారో వారికే శాశ్వతంగా హక్కు కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి, ఈఓఆర్డీ ఎస్.మాధవి, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

నేడు అగ్రికల్చరల్ కళాశాలలో స్పోర్ట్స్ డే

విశాలాంధ్ర -జెఎన్టియుఏ : ఆచార్య ఎన్‌జి. రంగా విశ్వవిద్యాలయం 2022-23సంవత్సరం అంతర్భాగ అనుబంధ కళాశాలల విద్యార్థులకు అంతర కళాశాలల స్థాయి క్రీడలు, ఆటలు, సాంస్కృతిక, సాహిత్య విభాగాలలో పోటీలను గురువారం నుండి 18వ తేదీ వరకు శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, అనంతపురంలో జరగనున్నట్లు ఆచార్య ఎన్‌జి.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి వ్యవహారాల డీన్ డా. పి. సాంబశివ రావు పాత్రికేయులు సమావేశం సమావేశంలో తెలిపారు. విద్యార్థుల విభాగంలో టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, క్యారంస్, చెస్, షటిల్, బాస్కెట్ బాల్ మరియు ఫుట్ బాల్ పోటీలు నిర్వహించబడతాయన్నారు. శ్రీ కృష్ణదేవరాయ వ్యవసాయ కళశాలతో పాటు వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన 16 కళాశాలలకు నుండి 436మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన వివరించారు.ముఖ్య అతిథిగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఏ. విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొంటున్నారని, గౌరవ అతిథిగా డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డా. ఏ. ప్రతాప్ కుమార్ రెడ్డి, విద్యార్థి వ్యవహారాల డీన్ డా.పి. సాంబశివరావు సభకు అధ్యక్షత వ్యవహరిస్తారని అన్నారు.కళాశాల అసోసియేట్ డీన్ డా.బి.రవీంద్రనాథ రెడ్డి, యూనివర్సిటీ హెడ్ఆఫ్‌ఫిజికల్ ఎడ్యుకేషన్ డా. ఆర్. రవికాంత్ రెడ్డి, సహాయ ఆచార్యుల డా. జి. గోవర్ధన్, డా. నాగేశ్వరి, డా. దీప, కుమారి హేమ శ్రీలత, పాల్గొన్నారు.

విద్యార్థులకు పరస్పర అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: యమ్ బి ఏ యమ్‌సిఏయమ్ ఎస్సీ విద్యార్థులకు గత మూడో రోజులుగా సీనియర్ విద్యార్థుల తో జూనియర్ విద్యార్థులకు పరస్పర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ముగింపు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యమ్ అధ్యాపకుడు యస్ సాయిరాం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్స్ బి భాస్కర్ రెడ్డి,కే హెచ్ వనజమ్మ మరియ వైవి నాగరాణి హాజరు అయ్యారు. బి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి జీవితం లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యం తో ఎదుర్కుంటూ ఎదగాలని, భయపడితే చిన్న చిన్న విషయాలుకూడా మనల్ని వెంటాడి తరుముతాయని పేర్కొన్నారు. అలాంటి భయాలను పోగట్టటానికే సీనియర్ విద్యార్థులతో పరస్పర అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.సీనియర్ విద్యార్థుల మాట్లాడుతూ శ్రద్ధ తో అధ్యాపకులు చెప్పినది అనుసరిస్తే మంచి ఫలితాలు వస్తాయని, డిగ్రీ చదివినంత సులభంగా పిజి కోర్స్‌లు ఉండవని, ఈ రెండేళ్ళు కష్ట పడితే మంచి భవిష్యత్తు తప్పక ఉంటుందని,ఇక్కడ అధ్యాపకుల నుండి మంచి ప్రోత్సహం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ పనులను ప్రారంభించండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో 85 నూతనంగా33/11 విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణానికి ప్రభుత్వం ప్రతి పాదలను సిద్ధం చేసిందని, వాటిని వెంటనే ఆమోదించి పనులు ప్రారంభించాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి అయిన పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి గురువారం విజయవాడలో కలిసి విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురవడం వల్ల భూగర్భ జలాలు కూడా విపరీతంగా పెరిగాయని,విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడానికి తక్షణమే ప్రతిపాదించిన సబ్‌స్టేషన్లనిర్మాణపనులనుప్రారంభించాలని కోరినట్లు తెలిపారు. **9నూతన సబ్‌స్టేషన్‌లకు ప్రతిపాదనలు....:** ఉరవకొండ నియోజక వర్గంలో 9నూతన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మాణానికి ప్రతిపాదనలను పంపినట్లు ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి తెలిపారు. కూడేరు మండలంలోని అరవకూరు, జల్లిపల్లి, ఉరవకొండ మండలంలో నింబగల్లు, కౌకుంట్ల,రాకెట్ల,వజ్రకరూరు మండలం పిసి ప్యాపిలి,విడపనకల్లు మండలం గడేకల్లు, బెలుగుప్ప మండలం నక్కలపల్లి,రాం సాగరం గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు.

బీబీ హాస్పిటల్ తనిఖీ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : సరోగసి (అద్దె గర్భం), ఏఆర్టి



(సహాయ పునరుత్పత్తి సాంకేతికత),అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న బేబీ హాస్పటల్ మరియు సద్గుణ ఫర్టిలిటీ సెంటర్ లను గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.యుగంధర్ మరియు కమిటీ బృందం వారు తనిఖీ నిర్వహించారు. అక్కడ వైద్యులతో సమావేశమై అనుమతికి సంబంధించిన విషయం మరియు ఆసుపత్రి లో సదుపాయాలను పరిశీలించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గైనకాలజీ హెచ్ ఒ డి డా.మాణిక్య రావ్, పెథాలజిస్ట్ డా. శ్రీనివాస్, సోషియాలజిస్ట్ డా.రమణ, రేడియాలజిస్ట్ డా. మనోరంజన్ రెడ్డి, డెమో భారతి, డిప్యూటీ డెమో త్యాగరాజు, సుబ్రహ్మణ్యం, వేణు గోపాల్ పాల్గొన్నారు.

వివాహనికి హాజరైన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - యాడికి : మండలంలోని సాక్షి మాజీ విలేకరి జూటూరు రామాంజులరెడ్డి కుమారుడు జూటూరు చరణ్ ఫణీంద్ర రెడ్డి వెడ్స్ గౌతమి ల వివాహానికి గురువారం హాజరై మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్ లు నూతన వధువారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు,అవుకు నాగరాజు, కోట చౌదరి, కాయపాటి ప్రసాద్, తాటి రాజా, దూద్ వలి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అక్రమాలపై విచారణ

విశాలాంధ్ర - కొత్తచెరువు : కొత్తచెరువు మేజర్ గ్రామ పంచాయతీలోని అక్రమాలపై గురువారం పెనుగొండ ఇంచార్జ్ డిఎల్‌పిఓ బాలాజీ పంచాయతీలోని రికార్డులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేశారని ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని, అలాగే పత్రికల్లో సైతం అవినీతిపై వార్తలు వచ్చాయని, ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ జరిగిన వాటిపైన విచారణ నిర్వహించమని తమకు ఆదేశాలు అందాయన్నారు. అవినీతి అక్రమాలపై విచారణ నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజుల్లో విచారణ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. అనంతరము ఇందులో జరిగిన నివేదికను జిల్లా కలెక్టర్ బసవంత కుమార్ కు అందజేస్తామన్నారు. పంచాయతీలో ప్రతి మూడు నెలలకు ఒకసారి వార్డు మెంబర్లతో సమావేశాన్ని నిర్వహించాలన్నారు. ఎన్నిక అయినప్పటి నుండి సమావేశాలు గాని, ఎలాంటి రికార్డులు గాని, పొందుపరిచిన దాఖలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిద్ధారెడ్డి పాల్గొన్నారు.

నాడు - నేడు పనులపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర- బత్తలపల్లి: ప్రభుత్వం చేపట్టిన నాడు నేడు పనులపై వెంటనే విచారణ జరిపించాలని విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక తహసిల్దార్ సూపరిడెంట్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతులయ్య, ఎస్ఎఫ్ నాయకుడు హరిలు మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో నాడు నేడు పనుల పైన జరిగిన స్థానిక పాఠశాల హెచ్ఎం, పుట్టేదారులు కలిసి అవినీతికి పాల్పడ్డారని వెంటనే వాటిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకంపై ఏజెన్సీకి విద్యార్థులకు సరిపడా సరుకులు బియ్యం ఇవ్వకుండా హెచ్ఎం తనకు కావలసిన వాళ్లకు ఈ ఏజెన్సీ ఇప్పించాలని ప్రయత్నాలు చేస్తూ వాళ్లకు నానా ఇబ్బందులు గురి చేస్తున్నారు నాడు నేడు వర్కుల్లో దాదాపు సంవత్సరం కాలం నుంచి మంజూరైన రూముల్లో ఇంతవరకు వర్కు మొదలుపెట్టిన పాపను పోలేదు అది ఎంఈఓ గారి నిర్లక్ష్యమా హెచ్ఎం గారి నిర్లక్ష్యం అనేది తెలియాల్సింది వీరిద్దరి మధ్య ఉన్నటువంటి ఒప్పందాల వల్ల విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యేవిధంగా దారితీస్తున్నాయి నాడు నేడు పనుల్లో వెంటనే మంజూరు చేసినటువంటి ప్రతి ఒక్క బిల్డింగ్ పనులను వెంటనే కట్టించి విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు కల్పించి సరైన పద్ధతిలో భోజనం వడ్డించాలని ఈ ఎంఈఓ, హెచ్ఎం మీద, ఏసీబీ, విజిలెన్స్ అధికారులకు ఈ ఫిర్యాదును పంపవలసిందిగా విద్యార్థి సంఘాల జేఏసీగా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షన పెద్ద ఎత్తున ఆందోళన శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సూర్య తేజ, ఏఐఎస్ఎఫ్ నాయకులు హరి, మురళి, నవీన్, కిషోర్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-తలుపుల: మండలంలోని పెద్దనవారిపల్లి రెవెన్యూ గ్రామంలో ఎర్రి పల్లి గ్రామంలో గురునాథ్ ,గంగన్న వారి తడిసిన వరి ధాన్యాన్ని మండల వ్యవసాయాధికారి షాదాబ్, పెద్దన్నవారిపల్లి రైతు భరోసా కేంద్రం విఏఏ గౌతమి పరిశీలించడం జరిగింది. తగు సహాయక చర్యలకోసం నివేదికలను పైఅధికారులకు పంపిస్తామని రైతులకు వివరించడం జరిగింది. అదే విధంగా వేపమానిపేట, ఓబులరెడ్డి పల్లి గ్రామాలలో సాగు చేసిన వేరుశెనగ పంట ను పరిశీలించడం జరిగింది. లద్దె పురుగు నివారణకు థయోడికార్బ్ 200 గ్రాములు, లేదా నోవాల్యురాన్ పిచికారి చెయ్యాలి, లేదా విషపు ఎర ఉండలను చిన్నవిగా తయారు చేసి ఎకరా పొలం లో సాయంత్రం సమయంలో సమానంగా చల్లాలి, వచ్చ దోమ నివారణకు ఇమిడక్లోప్రయిడ్ ఎమ్మెల్ ఆసిఫెట్ 300 గ్రాములు పిచికారి చెయ్యాలి, విషపు ఎర తయారీ వరి తవుడు 5 కేజీలు మరియు బెల్లం 1/2కేజీలు క్లోరోఫైరీఫాస్ ఎం.ఎల్ వాడాలని రైతులకు అధికారులు తెలియజేశారు.

విస్తృత స్థాయి సమావేశానికి తరలిరండి

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల వ్యాప్తంగా ఉన్న వైసిపి కుటుంబ సభ్యులు ఈనెల 17వ తేదీ శనివారం పెనుకొండలోని మార్కెట్ యార్డ్ లో జరిగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానిక తరలిరావాలని సోమందేపల్లి మండల వైసిపి కన్వీనర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్,అటవీ, భూగర్భ గనుల శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతారని, కావున శనివారం ఉదయం 9 గంటల నుండి నిర్వహించబడే ఈ సమావేశానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు, చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - నల్లచేరువు రూరల్ : గత 25 సంవత్స రాలుగా పరిష్కరాం కాని రోడ్డు సమ స్యను కదిరి ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్క రించారు. మండల పరిధిలోని బండ్రే పల్లి నుండి చెర్లోపల్లి రిజర్వాయర్ వరకు 1.65 మీటర్లు మేర 1కోటి 40 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణ పనులకై భూమి పూజ కార్యక్రమంను నిర్వహించి ఎంపీపీ రమణారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు లేక చాలా అవస్థలు పడ్డామని, సమస్యను పరిష్కరించిన కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్దారెడ్డి కి రుణపడి ఉంటామని తెలిపారు. వైస్ ఎంపీపీ నారాయణ స్వామి,జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రా రెడ్డి, సర్పంచ్‌రమణా రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని కొడికొండ చెక్ పోస్ట్ వద్ద స్థానిక ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, చౌలూరు మధుమతిరెడ్డి ఆధ్వర్యంలో రాయలసీమ రీజనల్ కోఆర్డినేటర్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పూల మాలలతో, పుష్ప గుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో మంత్రి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తల సమావేశానికి బెంగళూరు నుండి హిందూపురం వస్తుండగా స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు విరివిగా కార్యక్రమంలో పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం హాజరైన వారందరూ అతని వెంట హిందూపురం తరలి వెళ్లారు.

శుభకార్యల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-అగళి: కర్ణాటక ప్రాంతం శిర పట్టణంలోని మంజు కంఫర్ట్ లోజరిగిన అగలి మండలం డాక్టర్ పుట్టస్వామి కుమార్తె నిశ్చితార్థంనకు అదేవిదంగా స్థానిక ఆర్ కె కళ్యాణమంటపంలో జరిగిన రాగినింగనహల్లీ చిక్కప్పయ్య కుమారుని వివాహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరైనారు.జడ్పీటీసీ ఉమేష్, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్,మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాస్ ఇంజినీర్ చలపతి, జనరల్ సెక్రటరీ జయన్న, కృష్ణప్ప, రంగనాథ్,ఈవేడుకల్లో పాల్గొన్నారు. డాక్టర్ పుట్టస్వామి చిక్కప్పయ్య లు వేడుకల్లో పాల్గొన్న అతిథులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

పోలీస్ శాఖ ఆద్వర్యంలో అయ్యప్పస్వామి పూజా

విశాలాంధ్ర - అమడగూరు : స్థానిక మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో పోలీస్ శాఖ ఆద్వర్యంలో యస్ఐ వెంకటనారాయణ అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్పస్వామి చిత్ర పటానికి ప్రత్యేకంగా అలంకరించి పడి పూజలు నిర్వహించారు. గురుస్వామి సత్యం స్వామి పూజాలు చేశారు.పెద్ద సంఖ్యలో అయ్యప్పస్వామి మాలధారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి కన్యపూజ,నెయ్యాభిషేకం, పాలభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి మాలదారులకు, భక్తులకు బిక్షను ఏర్పాటు చేశారు.పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ మద్దిలేటి, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, చంద్రహాస్, రత్నాకర్, విజయభాస్కర్, గురుస్వాములు తిప్పిరెడ్డి, శ్రీనివాసచారి, అంజినేయులు, అయ్యప్పస్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ను కలిసిన డిప్యూటీ మేనేజర్

విశాలాంధ్ర-నల్లచెరువురూరల్: కదిరి శాసనసభ్యులు కార్యాలయంలో గురువారం నల్లచెరువు మండల పరిధి నడిమి పల్లి గ్రామానికి చెందిన నాగ బయారెడ్డి కుమారుడు సనత్ కుమార్ రెడ్డి, ఎన్ హెచ్ ఏ ఐ లో డిప్యూటీ మేనేజర్ శాసనసభ్యులు డాక్టర్ పివి సిద్ధారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సనత్ కుమార్ యు పి ఎస్ సి ఆల్ ఇండియా ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2021 లో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో సెలెక్ట్ అయినందుకు ఎమ్మెల్యే అభినందించారు. సనత్ కుమార్ ఎన్ఐటి కే సూరత్కల్ లో బి టెక్ సివిల్ ఇంజినీరింగ్ పూర్తిచేసి ఐఐటి హైదరాబాద్ లో ఎం టెక్ స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, టెంపుల్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ రవి కుమార్ రెడ్డి, జయరామి రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులు వేగవంతం

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం క్రింద రీ సర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కలెక్టర్ బసంత్ కుమార్ తెలిపారు.గురువారం విజయవాడ సిసిఎల్ఏ కార్యాలయం నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్ ఇంచార్జ్ ఆర్డిఓ భాగ్యలక్ష్మి, ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ,ఇప్పటికే జిల్లా ఎంపిక చేసిన 26 గ్రామాల్లో 13వ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, ఏడు గ్రామాలకు సంబంధించి ల్యాండ్ పార్సిల్ మ్యాప్ ప్రింటింగ్ కూడా రావడం జరిగిందని వివరించారు.మిగిలిన గ్రామాల్లో కూడా ప్రింటింగ్ ప్రక్రియ జరుగుతోందన్నారు. 24గ్రామాలకు విలేజ్ మ్యాప్‌లు రావడం జరిగిందన్నారు .గ్రౌండ్ టు థింగ్ వేగంగా చేపడతామన్నారు.జనవరి 15 లోపు పూర్తి చేసేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారు.రీ సర్వేపై ఇప్పటికే జిల్లా మండల క్షేత్రస్థాయి అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని వివరించారు.రీ సర్వే పై అన్ని అంశాలను తెలియజేయడం జరిగిందన్నారు.

సర్దార్ వల్లభాయ్, పొట్టి శ్రీరాములు త్యాగాలను మరువలేము : కలెక్టర్ బసంత్ కుమార్.....దేశ ఐక్యత కోసం భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని మరువలేమని అలాగే పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తి అని వారి సేవలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లో వారి ఇరువురి వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలనే త్యాగం చేశారన్నారు. ఆయన త్యాగ ఫలితమే 1956 నవంబర్ 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. పటేల్ స్వాతంత్ర సమరయోధుడి గాక సంస్థానాలను భారతదేశంలో విలీనం కావడానికి గట్టిగా కృషి చేశారన్నారు. ఉప ప్రధానిగా, హెూం మంత్రిగా ఎన్నో సేవలు అందించారన్నారు.

'ఇదేం ఖర్మ' మన రాష్ట్రానికి కార్యక్రమం

విశాలాంధ్ర-తలుపుల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఇదేం-ఖర్మ మన రాష్ట్రానికీ ప్రోగ్రాంను కదిరి మాజీ ఎమ్మెల్యే కదిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి పంచాయితీ లోని మైరాడ,చిన్నన్నవారిపల్లి,కాయలపల్లి,చిన్నన్నవారిపల్లి హరిజనవాడ లో తలు పుల మండల కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో తలుపుల మండల పరిశీలకులు అయినటువంటి పల్లపు రామాంజనేయులు, వడ్డే బాబు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అను కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి తీసుకెళ్లడం జరిగింది.తలుపుల మండల జనరల్ సెక్రటరీ జయచంద్ర.యూనిట్ ఇంఛార్జీలు శ్యామ్ సుందర్ రెడ్డి, రామంజులు,అమర్నాథ్, సిద్ధమనాయుడు,కృష్ణ. బూత్ కన్వీనర్లు మల్లికార్జున నాయుడు,డి.వెంకటనారాయణ,రమణ,గుడాలగొంది సుబ్బారెడ్డి, రమేష్, మండల రైతు సంఘ అధ్యక్షుడు నారాయణ స్వామి. బూత్ కమిటీ మెంబర్లు వసంత నాయుడు, ఆంజనేయులు, మస్తాన్, నరసింహులు, చిన్న మల్లేష్. మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, టీడీపీ నాయకులు రాధాకృష్ణ, పెద్ద మల్లేష్, బాబు, అల్లాబకాశ్, అలాగే టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తలుపుల : స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో ఉపసర్పంచ్ డీకే బాబు ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ఆదేశాల మేరకు గుడ్ ఈవెనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఉపసర్పంచ్ డీకే బాబు తలుపుల ఎస్టీ కాలనీలో నివాస ముండే శ్రీరాములు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 15,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అదే కాలనీలో నివాసం ఉండే వెంకటే శ్వర్లుకు 5,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. తలుపుల కోటవీధిలో బాబ్జాన్ కు 5,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అదే కాలనీలో నివాసం ఉండే ఖాదర్ హుస్సేన్‌కు 12,000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. మరియు తలుపులలోని వృద్ధురాలికి 4,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. తలుపుల బీసీ హాస్టల్ ను తనిఖీ చేయడం జరిగింది. తలుపుల మాజీ సర్పంచ్ ఫయాజ్, రమేష్, సుభాన్, ప్రభు, శ్రీధర్, పోస్ట్మాన్ భాష,ఎస్టి కాలనీ కుమార్, మౌలా, నాయకులు పాల్గొన్నారు.

రక్త పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పదివేల రూపాయలు విలువచేసే రక్త పరీక్ష సామాగ్రిని ముదిగుబ్బ మండలం కొడరాళ్లపల్లి గ్రామానికి చెందిన ఉషా భరత్ ఇన్చార్జ్ సూపరిడెంట్ డాక్టర్ నజీర్ కు గురువారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో వందలాదిమంది వివిధ రోగాలకు వైద్య చికిత్సల కోసం వస్తున్నారని, ఇందులో అత్యవసరమైన రక్త పరీక్ష పరికరాలు ధనవంతుగా తాను విరాళంగా ఇవ్వడం జరిగింది అన్నారు. వైద్యులు,ల్యాబ్ఇన్చార్జ్ జయమ్మసభ్యులు అశోక్ రెడ్డి కృష్ణకాంత్ నర్సింలు కృతజ్ఞతలు తెలియజేశారు.

మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి నల్లమడ మండలం నల్ల సింగయ్య గారి పల్లి లో ఈ నెల 21వ తేదీ ఉచిత వైద్య శిబిరము నిర్వహించడం జరుగుతుందని మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి, జెడ్పిటిసి గంగాదేవి శంకర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఉచిత మెడికల్ క్యాంపు పోస్టర్లను ఆవిష్కరించారు. అన్ని రకాల జబ్బులకు చికిత్సలు అందించి మందులను ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అలాగే ఈ నెల 18వ తేదీ పుట్టపర్తి నియోజకవర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం పుట్టపర్తిలో నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి రాయలసీమ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాల్మీకి శంకర్, నాగరాజు, నాగభూషణ్, గిరిబాబు, సుబ్బారావు, యోగానంద రెడ్డి, వెంకట్రాముడు, ఎల్లప్ప, భాస్కరబాబు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో అందరూ నడవాలని గ్రంథాలయ అధికారిని అంజలి సౌజన్య తెలిపారు.గురువారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి వేడుకలను పాఠకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. తొలుత చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు.వారి సేవలు అనన్యమైన అని తెలిపారు. సిబ్బంది రమణ నాయక్, శివమ్మ, గంగాధర్,పాటకులు పాల్గొన్నారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : వైసీపీ పాలనలో అరాచకాలు, దౌర్జన్యాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ పాలనకు చర మగీతం పాడే సమయం ఆసన్న మైందని మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు.గురువారం నగర పంచాయతీలోని కర్ణాటక నాగేపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో వారు మాట్లాడు తూ,రాష్ట్రంలో నిత్యవ సర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్నాయని,నిరుద్యోగ సమస్య పెరిగిపోయిం దని విమర్శించారు. గట్టిగా నిలదీసిన నాయకులను పోలీసుల ద్వారా అరెస్టు చేస్తున్నారన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో ప్రభుత్వ పాలన చూస్తూ ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.ఈ అరాచక దౌర్జన్య పాలన పట్ల ప్రజలు విసిగిపోయి ఉన్నారని 2024 ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ ధృతరాష్ట్ర పాలనపై ప్రజల్లో చైతన్యం తెస్తామన్నారు.టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు,పార్లమెంటు పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రత్నప్ప చౌదరి, బేకరీ నాయుడు, అంబులెన్స్ రమేష్, మాల మనోహర్, కరణం సుబ్రహ్మణ్యం, రాజప్ప, శ్రీరాములు, రమేష్,తెలుగు మహిళా నాయకురాలు మాధవి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి లక్ష్యాన్ని నెరవేర్చడమే అందరి లక్ష్యం



విశాలాంధ్ర-మడకశిర : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంచుకున్న లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని మంత్రి పెద్దారెడ్డి రామచంద్రారెడ్డి కార్యకర్తలకు నేతలకు దిశా నిర్దేశం చేశారు. గురువారం పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో మడకశిర నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు శంకర్ నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 లో జరిగే 175 నియోజకవర్గాల అభ్యర్థులను గెలిపించి టిడిపిని క్లీన్ స్విప్ చేయాలని పేర్కొన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కానీ సంక్షేమ పథకాలు 98.4% అమలు చేసి అన్ని రాష్ట్రాలకు మార్గ దర్శిగా నిల్చాడన్నారు.ప్రతి నియోజకవర్గంలోనూ లోటుపాట్లు ఉంటాయని వాటిని ప్రత్యేకంగా చూపించి పార్టీని దెబ్బతీయడానికి ఎవరు ప్రయత్నం చేయకూడదని సుతి మెత్తగా హెచ్చరించారు.ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి,సంక్షేమం గ్రామాల్లో ప్రజలకు చేరువ కావడం మూలంగా గడప గడపకు కార్యక్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ నియోజకవర్గం పరిశీలకుడు అశోక్ కుమార్, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్ మాజీ శాసనసభ్యులు వైటీ ప్రభాకర్ రెడ్డి, నరసే గౌడ్ తదితరులు ప్రసంగించారు. అన్ని మండలాల కన్వీనర్లు జడ్పిటిసిలు,ఎంపీపీలు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు,సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలోని స్థానిక శ్రీకంఠపురంలోని జేవిఎస్ ప్యాలెస్ నందు గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందుపురం నియోజకవర్గము విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు.శ్రీ సత్య జిల్లా అధ్యక్షులు శంకర్ నారాయణ అధ్యక్షత వహించగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయనతో పాటు ఎంపీ గోరంట్ల మాధవ్,హిందూపురం అసెంబ్లీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ ,నవీన్ నిశ్చల్,చౌలురు మధుమతి, ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ,కొండూరు వేణుగోపాల్ రెడ్డి,ఎంపీపీలు రత్నమ్మ, పురుషోత్తమ రెడ్డి,వెంకటలక్ష్మమ్మ,జెడ్పిటిసిలు నాగభూషణం,శ్రీనివాస్ రెడ్డి,అనూష,మున్సిపల్ వైస్ చైర్మన్ లు బలరామరెడ్డి, జబివుల్లా, నియోజకవర్గంలోని ఎంపీటీసీలు,సర్పంచులు ,డైరెక్టర్లు తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం

విశాలాంధ్ర-లేపాక్షి : దక్షిణ భారత చరిత్రలోనే సంస్కృతి సాంప్రదాయా లకు శిల్పుల నైపుణ్యం నాణ్యతను చూడాలంటే లేపక్షికే రావాలని శిల్పకళా వైభవం మహాద్భుతం అని కర్ణాటక ప్రభుత్వ మీడియా అకాడమీ అధ్యక్షులు సదాశివ షెనాయ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం లేపాక్షి దుర్గా వీరభద్ర స్వాముల దేవాలయాన్ని ఆయన సందర్శించారు. దేవాలయంలోని వివిధ శిల్పకళలో తైల వర్ణ చిత్రాలు చూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆయనకు చరిత్ర పరిశీలికుడు మైనా స్వామి ప్రత్యేక స్వాగతం పలికి ఘనంగా సన్మానించి లేపాక్షి జ్ఞాపకం అందజేశారు. వారసత్వ కట్టడాలలో లేపాక్షి కి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని ఇంత పెద్ద దేవాలయానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే శాశ్విత యునెస్కో గుర్తింపు ఇవ్వాలని ఆకాంక్షించారు.తమ వంతుగా కూడా లేపాక్షి దేవాలయ చరిత్ర కర్ణాటక ప్రాంతంలో ప్రచారం చేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

కరాటేలో ప్రతిభ చూపిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇటీవల అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో జరిగిన జూడో సెంట్రల్ జోనల్ లెవెల్ కరాటే పోటీలలో ధర్మవరానికి చెందిన జూడో క్లబ్ కరాటే విద్యార్థులు మంచి ప్రతిభను చాటారని ఇనాయత్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఇనాయత్ భాషా మాట్లాడుతూ మైనస్ 30 కేజీ విభాగంలో యేసు రాజు గోల్డ్ మెడల్, , మైనస్ 55 కేజీల విభాగంలో రియాజ్ అహ్మద్ గోల్డ్ మెడల్, మైనస్ 57 కేజీల విభాగంలో బేబీ బ్రాంచ్ మెడల్, మైనస్ 40 కేజీల విభాగంలో ఇర్షాద్, మైనస్ 45 కేజీల విభాగంలో రియాజ్ అహ్మద్, బ్రాంచ్ మెడల్స్ ను సాధించారని తెలిపారు. ఈ మెడల్స్ ను స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ విద్యార్థులందరికీ కూడా జూడో స్టేట్ సీఈవో బాబు, జూడో కోచ్ రాజశేఖర్, పురుషోత్తం, ఆర్డిటి కోచ్ మురళీకృష్ణ చేతుల మీదుగా ఛాంపియన్‌షిప్ కప్పులు కూడా అందజేశారు. అనంతరం ప్రతిభ చాటిన కరాటే విద్యార్థులు అందరినీ కూడా కోచ్ ఇనాయత్ భాషా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - కొత్తచెరువు : ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు కు అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన కృషి మరువలేనిదని అలాగే దేశ స్వతంత్రం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన పోరాటాలు మరువలేనివని గ్రంథాలయ అధికారి కె.జయరాం తెలిపారు. శాఖ గ్రంథాలయంలో గురువారం వారి వర్ధంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం చేశారన్నారు. వీరిని ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.పాఠకులు మహమ్మద్ వెంకటరమణ అప్ప,బాబయ్య,ప్రభాకర్, రసీదు, మోహన్, అటెండర్ మునీరు పాల్గొన్నారు.

పశువులను రోడ్ల పై వదిలితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములో పశువులను పెంచుకునే వారందరూ కూడా తమ తమ పశువులను రోడ్ల వైపుకు వదిలితే కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ నాగార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ పశువులు రోడ్ల వైపుకు రావడంతో బాటసారిలు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి కావడమే కాక, ప్రమాదాలకు కూడా చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. కావున ఇకనుంచి రోడ్ల వైపుకు పశువులు కనపడితే గోషాలకు తప్పనిసరిగా తరలించడం జరుగుతుందని తెలిపారు. పశువుల పోషకులు ఈనెల 18వ తేదీలోగా తమ తమ పశువులను ఇళ్ల వద్దనే ఉంచుకోవాలని తెలిపారు. అలా చేయకుండా ఉంటే పశువుల యాజమాన్యులపై జరిమానాతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా మండల పూజ మహోత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల: పట్టణంలోని తామర ఒడ్డు వద్ద వెలసిన అయ్యప్ప స్వామి సన్నిదానం వద్ద అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ,గురుస్వామి తిప్పన్న మరియు రాజ పురోహితులు మేఘనాథ్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్త బృందం గురువారం 14వ మండల పూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పూజలో భాగంగా తొలుత తెల్లవారుజామున నాలుగు గంటల నుండి గంగపూజ, పుణ్యాహం నాంది, నిర్వహిం చిన అనంతరం సమగ్రహారాధన, కలశ స్థాపన, అర్చనలు ,పూర్ణాహుతి, హస్తావదాన సేవ,కార్యక్రమాల అనంతరం మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా వివిధ రకరకాల పూలతో ఆకర్షణీయంగా అలంకరించారు.మండల పూజలో భాగంగా సాయం త్రం నాలుగు గంటల నుండి స్వామి వారిని పట్టణ పురవీధుల్లో స్వామివారిని వెండి రథంపై ఊరేగింపు కార్యక్రమం ముత్యాల పల్లకిలో విద్యుత్ దీపాలంకరణతో వాయిద్య గోష్టితో ఊరేగింపు కార్యక్రమం కనులు విందుగా అయ్యప్ప స్వాముల భజనలతో అయ్యప్ప పాటల తో ఆడుతూ పాడుతూ పట్టణ పురవీధుల్లో అయ్యప్పలు భక్తి పారవశ్యంతో మండల ఉత్సవ కార్యక్రమం మరియు హరిహర సుత అయ్యప్ప ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గోరంట్ల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.